బాబూరావుకి జాలేసింది.

బ్రీఫ్‌కేసుని బడ్డీకొట్టు ముందున్న కర్ర బెంచీమీనుంచి సిగరెట్ పేకెట్‌తీసి సిగరెట్ వెలిగించి. ఒక దమ్ములాగి విలాసంగా పొగ వదులుతూ మళ్ళా అటే కొట్టు వేపే చూశాడు.

"నోటు సెల్లని సెప్తన్నాను కాదేటి? ఇనుకోవేటి? సూడు దీనిండ ఎన్ని బొక్కలున్నయొ. ఇంకోటి" అంటూ టీకొట్టు ఆసామి పండుమీసాల ఆసామిని సతాయిస్తున్నాడు.

"ఇంకోటి నేదంటే యినుకోవేటి? ఇయాళా రేపూ రూపాయి నోట్లన్నీ సిరిగినయో. నలిగినయో. బొక్కలున్నయో. నానేవన్నా అచ్చు కొట్టిస్తన్ననా కొత్త నోట్లు తెచ్చేనానికి. బస్సు కండక్టరిచ్చినడు. నాను నీ కిచ్చినను. సెల్కపోతే యిచ్చి. ఈపాలి లచ్చిం వారం సంతకని' వస్త కదా" అంటూ పోబోతున్నాడు పండుమిసాల ఆసామి.

"మంచి మాటే! ఈ రూపాయి నాకాదెట్టుకుని నీ కోసరం సూస్తా కూకోవాలన్న మాట. ఇలాగైతే నా యాపారం దివాలా గజంబద్దే. గోస్సీ యిప్పేగల్నా.ఇయ్యియ్యి" మీదికొస్తున్నాడు కాఫీకొట్టు ఆసామి.

దుకాణంలో ఉన్నవాళ్ళు. చుట్టుపక్కల ఉన్నవాళ్ళు వింత చూస్తున్నారు. బస్సు స్టాండులో ఉన్న ఆ దుకాణం ఒకమూలగా ఉన్నా మనుషులతో ప్రొద్దుటినుంచి సాయంత్రం వరకు రద్దీగానే ఉంటుంది. అక్కడ సరుకులు కూడా చవక. సౌకర్యాలు లేవందుకే. ఆ సిటీలో అందుబాటులో వున్న హోటలది.

మీసాల ఆసామి పంచె పట్టుకున్నాడు. మొలలో ఎక్కడో నోట్లు దాచటం వాళ్ళ కలవాటు.

బాబూరావుకి జాలి మరింత అధికమైంది.

ద్రౌపది వస్త్రాపహరణం లాటి సీను చూడగలుగుతున్నందుకు చాలమందికి ఆనందంగా వుంది.

"ఏయ్ పెద్ద మనిషీ అతన్ని వదులు. ఆ పాత నోటు నాకియ్యి ఈనోటు తీసికో" అంటూ బాబూరావు ఒక రూపాయి నోటుని కాఫీకొట్టు ఆసామి మీదికి విసిరాడు.

అతని కళ్ళే కాదు,అందరి కళ్ళూ ఒక్కసారి జిగేల్ మన్నాయి.అది అన్నిరూపాయి నోట్లలా ముసిలిగా లేదు. పళ్ళు జుట్టు ఊడిపోయి నడుం వంగిపోయి నేడో రేపో అన్నట్టు లేదు. కుష్ఠు రోగిలా జీర్ణమైపోలేదు. పదహారేళ్ళ పడుచుపిల్లలా రెపరెపలాడుతోంది. మన్మధుని ధనువులా బింకమై పొంకమై వుంది. చూస్తే ముద్దెట్టుకోవాలన్నట్టుగా వుంది.

ఈ సంవత్సర మధ్యకాలంలో ఎవరూ కొత్త రూపాయి నోటును చూడలేదు. టీకొట్టు ఆసామీ ఆప్యాయంగా అందుకున్నాడు దాన్ని. అందమైన పడుచుపిల్లను సందిట్లోకి తీసికొనేంత ఆశగా రూపాయి నోటును అందుకుని కేష్‌బాక్సులో వేసుకున్నాడు.

పండుమీసాలకేమనాలో తెలీలేదు. రెండు చేతులు ఎత్తి దణ్ణమెడుతూంటే బాబూరావు చిరునవ్వుతో స్వీకరించాడు. టీకొట్టు ఆసామితో "ఒక బ్రూ చెయ్యి" అన్జెప్పి ఫాంటు జేబులోంచి ఒక కొత్త రూపాయి నోటును లాగి అతని వేపు విసిరాడు.అందరి కళ్ళు అతన్ని చిత్రంగా చూశాయి. నలగని. చెరగని నల్లని క్రాపు. తెల్లని టక్ చేసిన బట్టలు. కాళ్ళకి కొత్త చెప్పులు. పెదవుల మధ్య వెలిగే సిగరెట్.చదువుకున్న వాడిలా ఉన్నాడు కాని- ఆ ప్రాంతానికి కొత్తవాడిలా ఉన్నాడు.

"ఏం? ఎప్పుడూ రూపాయి నోటును చూడనట్టు చూస్తారేం? మీ దగ్గరేవైనా పాత నోట్లుంటే యివ్వండి. కొత్త నోట్లు యిస్తాను. నోటు నలిగినా, చిరిగినా అది గవర్నమెంటువారు వేసిందికనుక చెల్లదనటం పొరపాటు. దాన్ని గౌరవించక పోవటం గవర్నమెంటును అవమానించడమే. అది తెలుసుకోండి. మీకు చెల్లని నోట్లు మాకు చెల్లుతాయి. ఇవ్వండి పాతనోట్లు. కొత్త నోట్లిస్తాను" అన్నాడు పాత లాంతర్లకి కొత్త లాంతర్లిస్తానన్న మాంత్రికుడిలా.

అందరూ జేబులు తడుముకున్నారు. ఒక పది పాతనోట్లొచ్చి పడ్డాయి. ఆ నోట్లకి కొత్త నోట్లిచ్చి కాఫీ తాగేంతలో అతను వెళ్ళబోయే బస్సు రానేవచ్చింది. బయలుదేరి పోతోందికూడా. వ్యవధి లేదు. బాబూరావు బస్సువేపు పరుగెత్తాడు!

కొత్తనోట్లకోసం పాతనోట్లు తెచ్చిన వారికి ఆశాభంగమే అయింది. కొత్తనోట్ల వాళ్ళకి ఆనందంగా వుంది.


కొత్తనోట్ల వాళ్ళంతా టీ కొట్టులో చేరారు.

"అవున్రా దద్దా! సమ్మచ్చరమో రెండు సమ్మచ్చరములు పొద్దో అయినాది మనము కొత్త రూపాయనోటు దుక్కుసూసి. మరి ఈ బాబుకాడి కెలాగొచ్చినవంటావు కొత్త నోట్లు?" అన్నాడు పాతికేళ్ళ పడుచు కుర్రాడు తన పక్కన టీ చప్పరిస్తున్న ముసలాడితో. కొత్త రూపాయిని నలగనీయకండా చేతులో వుంచుకుంటూ.


"పల్లెటూరోళ్ళం. మనకన్నీ పాతనోట్లే గానే గవర్నమెంటు బాబులు.ఆళ్ళ కెప్పుడూ కొత్త నోట్లే" అన్నాడు ముసలాడు తనకేదో బాగ తెలిసినట్టు.

"పల్లకోరా, ముసిలీ. నీకేటో తెల్సినట్టు మాటాడతవ్. మన ఊర్ల నేరా, గవుర్నమెంటు ఉద్యోగస్తులు? ఆళ్ళకీ యిసుంటి నోట్లే. అసలా గవుర్నమెంటే అచ్చెయ్యకుంటే కొత్తనోట్లు యాడినుంచొస్తయిరా" అన్నాడు తలపాగ పెద్దమడిసి."అనాగంటె ఈకొత్తరూపాయలీబాబు కాడికేనాగొచ్చినయంటావు!" లా పాయింటు తీశాడు కొత్త నోటుదొరకని పాతనోటువ్యక్తి.ఆరిపోయిన చుట్టను వెలిగిస్తూ "గవుర్నమెంటోడేసినదోయ్!" అన్నాడు ముసలాడు. "గవుర్నమెంటోడేసేసి ఈబాబు సేతలే యెట్టేసినాడు: పల్లకోర ముసిలీ. ఈ బాబుకాడ ఇలాంటి కట్టలెన్నున్నయో" అన్నాడు చుట్టముట్టించుకుంటున్న వ్యక్తినుంచి సిగరెట్ వెలిగించుకుంటూ గిరజాల క్రాపు ఎగతాళిగ.

"ఇంతకీ ఏటంతావు?" అన్నాడు కాఫీ కొట్టు ఆసామి.



# బీదనోట్లు



జయంతి వెంకటరమణ

"అయ్యి. కోయంబత్తూరు నోట్లో ఏటో సూడు. దొంగ నోట్ల యాపారా లినాగే జరుగతయి. మనూరి కరణంగా రిబ్బాయి పేపర్ల సదివి సెప్పినడు గదా!" అన్నాడు గిరజాల క్రాపు.

"అయితే ఏటంతావు?దొంగ నోట్లంతావా ఏటి?" అన్నాడు మూడు కొత్త రూపాయలు సంపాదించిన ఆసామి చేతిలోని కళ్ళను నేల కాన్చి కళ్ళకే చేరగిలా వడుతూ.

"దొంగ నోట్లు గాకపోతె మియ్యందరికి సంతర్పణ ఏల సేసేసిన దంతావు?" అన్నాడు చుట్టముక్క సూరయ్య.

అందరూ ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.

"అవున్రా సన్నాసులు. పాతనోట్లకి కొత్త నోట్లిచ్చినోడు నీ సుట్టవా? నీ బామ్మరిదా?" అన్నాడు గిరజాల క్రాపు.

"ఓరి ఓపాలి నోటియ్యి. సూతను" అంటూ ముసలాడి చేతిలోంచి నోటు లాక్కుని వెలుగుకి అడ్డంగాపెట్టి అటు యిటు తిప్పి కిందికి చూచి పైకిచూచి "ఇది దొంగ నోటోయి" అన్నాడు కిళ్ళీబడ్డీమీద కూర్చుని అంతా విలాసంగా చూస్తున్న బడ్డీ యజమాని భద్రయ్య ఏదో అద్భుతాన్ని కనుక్కున్నట్టు.

అందరు ఒక్కసారి పిడుగు పడినట్లు దడుసుకున్నారు. వాళ్ళ దగ్గరున్న కొత్త నోట్లను పరిశీలించి చూసుకున్నారు. అసలు నోటులాగే ఉంది. దొంగనోటు ఎలా ఉంటుందో తెలియదు కనుక తికమకపడుతున్నారు.

"దొంగనోటంతన్నావు గదా. ఎనాగ సెప్తన్నావో సెప్పుదూ" అన్నాడు వందు మీసాలు.

"పాతనోటును దగ్గరపెట్టి సూడు తెలుసుద్ది. దొంగ నోటెనాగుంటాదో నాకు తెల్వు. ఎరికా. మీరినాగ నోటును దగ్గరెట్టుకుని కూకోండి. తదువరేటవుద్దో సూతురు గాని" అన్నాడు బడ్డీకొట్టు భద్రయ్య.

"ఏటవుతాది?" అడిగాడు గిరజాల క్రాపు.

"ఏటవుతాదా. నోటట్టుకుని మార్కెట్టు లోనకెల్లు తెలుసుద్ది పోలీసులు బొక్కలో తోస్తరు. ఎరికా! దొంగనోట్ల యవ్వారమంటే ఏటనుకున్నావ్!" అన్నాడు బడ్డీకొట్టు భద్రయ్య.

చేతుల్లో పాములున్నట్టు భయపడ్డారా కక్కకక్కడు.

"ఏటి సెయ్యటం! ఏటి సెయ్యటం" కంగారుపడ్డారంతా.

"మీ రింత ఎర్రి బాగులోళ్ళు కనకనే ఈ మూల మియ్యందరికీ ఈ నోట్లు పంచి పారిపోండు బాబు. ఈపట్నాన మీరే దొరికినరా? మరెవురూ దొరకలేదా? బస్సుకెల్తానన్నాడు బాబు. ఏ బస్సులవున్నదో సూడండి. మియ్యిమీను దెచ్చుకోండి" అంటూ సలహా యిచ్చాడు భద్రయ్య.

"ఇంకెక్కడుంతాడ్రా బాబు! శెక్కాలి బస్సెక్కేసినడు. నాను సూసినను" చెప్పాడో కుర్రాడు భాగవతమంతా విని.

"శెక్కాలి బస్సయితే పెట్రోలుబంకు కాడుంటాది సూడండి" సలహా యిచ్చారెవరో.

నోట్లు మార్చుకున్న వాళ్ళందరు అడ్డదార్ని పరుగెత్తారు. బస్సు పెట్రోలు బంకు నుంచి బయలుదేరి పోతోంది. అందులో బాబూరావున్నాడు. అందరూ కిటికీదగ్గర కూర్చున్న అతన్ని చూశారు. కొందరు బస్సుకు అడ్డంగా పరుగెత్తారు.

"ఆ....పండి! ....బస్సాపండి" అంటూ.

డ్రైవర్ బస్సాపాడు. కండక్టరు అడిగాడు "ఎక్కడికి? తొందరగా ఎక్కండి.

# చర్మ రోగం సోకిందా?



ఉపశమనం కలించే లిచెన్‌సా స్కిన్ అయింటు మెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతో కూడిన నిరపాయకరమగు నాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు...మరియు మొటిమ లకు చమటకాయలకు పొడువుడుకాయ లకు

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

**లిచెన్‌సా** స్కిన్ అయింటు మెంటు



సిల్ప్ఆర్ట్స్ అపూర్వ రూపకల్పన

**మంగళాక్షత కార్డులు**

నవదంపతులకు శుభాశీస్సులు

తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ, గుజరాతీ, మరాఠీ, పంజాబీ, ఇంగ్లీషు భాషలలో

అవసరమైనప్పుడు మీకు తెలిసిన షాపులలో విచా రించండి. లేవంటే-తెప్పించమనండి. ఈ కార్డులను పోస్టులో తెప్పించుకోవడం మీకు లాభసాటి కాదు.

SA/GC/84-3





వెనక బస్సు టయిమవుతంది" అంటూ తొందరచేస్తున్నాడు.

"మా మెక్కడికి రామోయి! ఆ దొంగ నోట్ల బాబును కిందికి దింపు. దొంగనోట్ల బాబు కిందికి దిగాల"అంటూ బాబూరావును చూపిస్తూ అరవటం ప్రారంభించారంతా.

బస్సులో వారంతా అతన్ని వింతగా చూశారు. దారిని పోయేవారు కూడా ఆగారు వింత చూడడానికి.బాబూరావు అదిరిపడ్డాడు.

ఇద్దరు ముగ్గురు బస్సులోకి చొరబడ్డారు.

"దిగు. కిందికి దిగు. మా నోట్లు మాకు పారీ" అంటూ అతనిమీది మీదికి వచ్చారు.

"ఆగండి, దొంగనోట్లేమిటి? మీ కెవరు చెప్పారు? నేను మీకిచ్చినవి దొంగనోట్లు కావు" నచ్చజెప్పబోయేడు.

ఎవరూ వినే స్థితిలో లేరు.

"దిగండి! దిగి మాటాడండి" అంటూ కిందనుంచి గోల చేయసాగారు.

బాబూరావు అదృష్టమో దురదృష్టమో ఆ బస్సులో ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్ కూడా వున్నాడు.

అతను ఫ్రంటు సీటులోంచి లేచి వచ్చి కలుగజేసుకున్నాడు. బాబూరావుమీద గొడవ చేసేవాళ్ళు ఆగారు.

"మిస్టర్! ఏవా నోట్లు!" అంటూ బాబూరావు చేతిలోంచి నోట్లందుకున్నాడు.

బాబూరావుకి భయమేసింది.

ఎస్. ఐ. పరిశీలించి చూశాడు. అతనికీ అంతుపట్టలేదు. "ఇవి మీకెక్కడివి?"

ధైర్యాన్ని చిక్కపట్టుకుని "బ్యాంకు కేషియర్ అయిన మా ఫ్రండిచ్చాడు" అని చెప్పాడు "నేను నూరు రూపాయల నోటిచ్చాను."

"ఏ ఊరు. ఎడ్రస్ చెప్పగలరా?"

"ఈ ఊరు కాదు" అంటూ ఎడ్రస్ చెప్పాడు. ఎస్. ఐ నోట్ చెయ్యలేదు.

"ఇవి దొంగ నోట్లంటే నాకు ఆశ్చర్యంగా వుంది. దొంగ నోట్లు బ్యాంకులోకి ఎలా వస్తాయి! దొంగనోట్లను నా స్నేహితుడు నా కెందుకిస్తాడు?" ఎదురు ప్రశ్నలు వేశాడు బాబూరావు భయపడుతూనే.

"అసలు వీళ్ళకీ. మీకు ఏమిటి సంబంధం" అడిగాడు. జరిగినదంతా చెప్పాడు బాబూరావు.

"వాళ్ళ పాతనోట్లు వాళ్ళ కిచ్చేసి మీకొత్త నోట్లు తీసికోండి" అన్నాడు.

ఒక్కొక్కరు బస్సులోకి వచ్చి ఎవరి నోట్లను వాళ్ళు పోల్చుకుని తీసుకున్నారు. విజయం సాధించినట్లు వాళ్ళు చూస్తూంటే. అనుమాన దృష్టితో బస్సులో వున్నవాళ్ళు చూస్తూంటే బాబూరావు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కన్నీళ్ళు నాపుకుంటూ "సార్! అవి దొంగనోట్లు కావు. నన్ను నమ్మండి"

## నెఫ్జా సంగీత నృత్యకళా పరిషత్

"నెఫ్జా" ఆధ్వర్యంలో జులై 9,10 తేదీలలో అఖిల భారత స్థాయిలో నెల్లూరు టౌన్ హాల్‌లో లలిత సంగీతం, తెలుగు, హిందీ సినిమా పాటలలోను, కూచిపూడి, భరతనాట్యం, రికార్డు డాన్సులలోను పోటీలు జరుగుతాయి. ఈ పోటీలకు సినీ సంగీత దర్శకులు, సినీ నృత్యదర్శకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. ప్రతి విభాగం లోను ప్రథమ బహుమతి రూ. 116/-, ద్వితీయ బహుమతి రూ. 58/- లు వున్నాయి. కూచిపూడి నృత్య విజేతలకు "నాట్యరాణి" స్వర్గీయ తుర్లపాటి కృష్ణకుమారి షీల్డు, భరతనాట్య విజేతలకు స్వర్గీయ మాగుంట రాఘవరెడ్డి షీల్డు, సంగీతంలో విజేతలకు ఎస్.పి. బాలసుబ్రమణ్యం షీల్డు బహూకరిస్తారు. మరొక 40 బహుమతులు వున్నాయి. వివరాలకు "సెక్రటరీ, నెఫ్జా నాటక కళాపరిషత్, నియర్ అనితా హాల్, నెల్లూరు-524 003కు వ్రాసి పొందవచ్చు.

# సమాచారమ్

## శ్రీ ఈమనికి సత్కారం

మే 8వ తేదీన మద్రాస్ తెలుగు సంగీత ఎకాడమీవారు స్వామి శంకరదాస్ ఆడిటోరియం ఆవరణలో మహామహోపాధ్యాయ ఈమని శంకరశాస్త్రిగారిని "వీణా వాదన విద్యా వల్లభ" బిరుదునిచ్చి సత్కరించారు. కార్యక్రమానికి ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉపాధ్యక్షులు శ్రీ సిహెచ్. జి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఎకాడమీ ఉపాధ్యక్షులు, ప్రముఖ నేపథ్య గాయకులు శ్రీ పి. బి శ్రీనివాస్ బిరుదు ప్రదాన పత్రం చదివారు. అనంతరం శ్రీ శంకరశాస్త్రి కచేరి రస హృదయులను రంజింపచేసింది.

## రైటర్స్ డైరీ

**యలమంచిలి** "క్రాంతి కళానికేతన్" వారు రచయిత(త్రు)ల చిరునామాలతో "రైటర్స్ డైరీ" అనే పుస్తకాన్ని వెలువరించాలని నిర్ణయించారు. అందుకుగాను రచయిత(త్రు)లు తమ ప్యాస్‌పోర్టుసైజు ఫొటోలతోపాటు, (ఇంగ్లీషు, తెలుగుల్లో) చిరునామాలను శ్రీ ఎ వి. డి రమేష్, క్రాంతి కళానికేతన్, గాంధీనగరం, యలమంచిలి (531 055)కి పంపవలసినదిగా కోరుతున్నారు.

అన్నాడు.

"కంగారుపడకండి. నాకు తెలుసు అవి నిజమైన నోట్లని. కాని పోలీస్ డిపార్టుమెంటుమీదే నమ్మకం పోతున్న రోజులొచ్చాయి. మీరు, నేను లాలూచీ పడ్డామని వీరంతా అనుకోకండా స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉంది కదా. అక్కడికి పంపుదాం" అంటూ బాబూరావు సమాధానం కోసం ఎదురుచూడకండా తన దగ్గరున్న రూపాయి నోట్లను కండక్టరు చేతికిచ్చి పంపాడు బ్యాంకులోకి ఎస్. ఐ.

రిజల్టుకోసం వేచి ఉండే విద్యార్థుల్లా అందరూ చూస్తున్నారు. బాబూరావు నెర్వస్ అయిపోయాడు.

వెళ్ళిన కొద్దిసేపటిలోనే కండక్టరు తిరిగి వచ్చాడు. అతని ప్రసన్నవదనం చూసి ధైర్యమొచ్చింది. "వీటిని అనుమానించేందుకేమీ లేదన్నారు సార్" అంటూ నోట్లను తిరిగి యిచ్చాడు.

ఎస్.ఐ. వాటిని బాబూరావుకిచ్చి "చిన్న తుపాను. వెలిసిపోయిందిలెండి" అన్నాడు అతని భుజం తడుతూ.

"ఒక మాట చెప్పనా?" అన్నాడు బాబూరావు సీటుకి ముందు సీటులో కూర్చున్న ఆసామి. అతను వ్యాపారస్తుడిలా ఉన్నాడు.

అందరూ అతనివేపు తిరిగారు.

"దొంగనోట్లు వేసేవాడు వందనోటు వేస్తాడు. ఏభై, ఇరవై, పది వేస్తాడు. ఒకటి రెండు లాభసాటి కావు. పెట్టుబడి కూడా రాదు" అన్నాడు.

అతను చెప్పిన ధర్మసూక్ష్మానికి అందరూ నవ్వారు.

కండక్టర్ రైట్ అన్నాడు.

నలిగిన, చిరిగిన నోట్లున్న వాళ్ళను వదలి బస్సు కదులుతూంటే బాబూరావు కిటికీ లోంచి వాళ్ళను చూస్తూ స్నేహపూర్వకంగా చెయ్యూపుతూ "పూర్ ఫెలోస్" అన్నాడు.

"ఇంకా వాళ్ళను చూసి జాలిపడుతున్నారా?" అడిగారెవరో అతన్ని చూచి.

"అవును. యిప్పటికీ నేను వాళ్ళను చూచి జాలిపడుతున్నాను. రూపాయి విలువ వాళ్ళకు తెలుసు. రూపాయి ఎంత కష్టపడితే వస్తుందో వాళ్ళకు తెలుసు. అందుకనే ఆ రూపాయి కోసం. వాళ్ళ కష్టార్జితం కోసం వాళ్ళెంతకైనా తెగించారు. ఇంత దూరం పరుగెత్తుకొచ్చారు. రూపాయినోటు పేదవాళ్ళది. అర్భకులది; అమాయకులది; అందుకే అది నాలుగేసి మడతలతో, చీద వాసన కొడుతూ, కనిపిస్తూంటుంది మనకు" అన్నాడు బాబూరావు.

బస్సులోని వాళ్ళంతా అతనివేపు జాలిగా చూశారు.


# సీతారామాంజనేయ సంవాదము

శ్రీ పరశురామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతము

( శ్రీ వఝ్ఝల నారాయణ శాస్త్రుల వారి టీకా తాత్పర్య సహిత విశేష వ్యాఖ్యలతో)

**ఇందులో:** సర్వాత్మ భావనము- వైరాగ్య స్వరూపము- చతుర్వింశతి తత్త్వము- పరమాత్మ స్వప్రకాశత్వము- ఓంకార స్వరూపాది నిరూపణలు- వర్ణాశ్రమధర్మ వివేచనము- శ్రీరామ మంత్ర మహాత్మ్యము- శ్రీరామచంద్ర దర్శనా సౌలభ్య సూత్రయోగము- యోగభేదములు- అభ్యాస నియమములు- ఖేచరాది ముద్రలు- దశవిధ ప్రణవనాదములు- ఈశ్వరుని విరాట్స్వరూపము- జీవ బ్రహ్మైక్య విచారము- నైమిత్తిక ప్రళయ స్వరూపము మొ॥ సవివరణములుగా పొందుపరచబడినవి

శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సుదీర్ఘ పీఠిక- శ్రీ బాపుగారి త్రివర్ణ ముఖపత్రం అమూల్య అలంకారాలు!!

అందమైన ప్లాస్టిక్ కవరుతో వెల రూ॥ **50.00**

M.O. ద్వారా రు.45-00 పంపిన వారికి మిగతా రు. 5.00 లకే వి.పి.పి. ద్వారా పంపబడును.

ప్రతులకు: **శ్రీ అరుణా బుక్ హౌస్** * 103, నారాయణ ముదలి వీధి మద్రాసు-600 079








**నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి !**



**చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి !**

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు మొ॥ సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:- ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 6-30 గం॥ వరకు.

ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి. 9 గం॥ వరకు.

**డాక్టరు. డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్**

పార్కు రోడ్, గుడివాడ-521 301. ఫోన్ : 522 హాస్పటల్, 540 నివాసం.